ప్రజాశక్తి
బుధవారం 05 జూన్ 2024
5
కర్నూలు



టిడిపిదే హవా..!

- రెండు పార్లమెంట్, 12 అసెంబ్లీ స్థానాల్లో కూటమి విజయం - రెండు అసెంబ్లీలతో సరిపెట్టుకున్న వైసిపి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టిడిపి కూటమి హవా కనపరిచింది. రెండు పార్లమెంట్ స్థానాలతో పాటు 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిడిపి కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. వైసిపి రెండు అసెంబ్లీ నియోజకవర్గాలతో సరిపెట్టుకుంది. కర్నూలు ఎంపీ స్థానంలో టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు సమీప ప్రత్యర్థి వైసిపి ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యపై 1,11,298 ఆధిక్యంతో విజయం సాధించారు. నాగరాజుకు 6,58,914 ఓట్లు పోలవగా బివై.రామయ్యకు 5,47,616 ఓట్లు సాధించారు. నంద్యాల ఎంపీ స్థానంలో టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డిపై 1,11,975 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. శబరికి 7,01,131 ఓట్లు రాగా బ్రహ్మానంద రెడ్డికి 5,89,156 ఓట్లు వచ్చాయి. ఆదోని అసెంబ్లీలో బిజెపి అభ్యర్థి వాల్మీకి పార్థసారథి తన ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి సాయి ప్రసాద్ రెడ్డిపై 18,164 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆలూరు అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ పై వైసిపి అభ్యర్థి బుసినే విరూపాక్షి 2,831 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మంత్రాలయం అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి ఎన్.రాఘవేందర్ రెడ్డిపై వైసిపి అభ్యర్థివై బాలనాగిరెడ్డి 12,805 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎమ్మిగనూరు అసెంబ్లీలో వైసిపి అభ్యర్థి బుట్టా రేణుకపై టిడిపి అభ్యర్థి బివి జయ నాగేశ్వరరెడ్డి 15,837 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కోడుమూరు అసెంబ్లీలో వైసిపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్‌పై టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి 21,583 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పత్తికొండ అసెంబ్లీలో వైసిపి అభ్యర్థి కంగాటి శ్రీదేవిపై టిడిపి అభ్యర్థి కెఇ శ్యామ్ కుమార్ 14,211 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కర్నూలు అసెంబ్లీలో వైసిసి అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ పై టిడిపి అభ్యర్థి టిజి.భరత్ 18,876 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పాణ్యం నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డిపై టిడిపి అభ్యర్థి గౌరుచరిత రెడ్డి 40,591 మెజారిటీతో విజయం సాధించారు. సిపిఎం అభ్యర్థి 3,081 ఓట్లతో మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి గంగుల బ్రిజేంద్రా రెడ్డిపై టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ 12,037 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బనగానపల్లెలో వైసిపి అభ్యర్థి కాటసాని రామిరెడ్డిపై టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి 26,258 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. డోన్ లో ఆర్థిక శాఖ మంత్రి, వైసిపి అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిపై టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి 6,049 ఓట్ల మెజారిటీతో విజయం

అంకెల్లో ఫలితాలు

మొత్తం ఎంపీ స్థానాలు	02
టిడిపి	02
వైసిపి	00
మొత్తం అసెంబ్లీ స్థానాలు	14
టిడిపి	11
వైసిపి	02
బిజెపి	01


14.బుడ్డా రాజశేఖర్‌రెడ్డి (శ్రీశైలం ఎమ్మెల్యే, టిడిపి)


15.జి.జయసూర్య (నందికొట్కూరు ఎమ్మెల్యే, (టిడిపి)


16.ఎన్ఎమ్‌డి.ఫరూక్ (నంద్యాల ఎమ్మెల్యే, టిడిపి)

గెలుపొందిన ఎంపీ అభ్యర్థులు

నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి	పార్టీ	మెజార్టీ
1. కర్నూలు ఎంపీ	బస్తిపాటి నాగరాజు	టిడిపి	1,11,298
2. నంద్యాల ఎంపీ	బైరెడ్డి శబరి	టిడిపి	1,11,975

గెలుపొందిన ఎమ్మెల్యే అభ్యర్థులు

నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి	పార్టీ	మెజార్టీ
1. ఎమ్మిగనూరు	బీవీ.జయనాగేశ్వరరెడ్డి	టిడిపి	15,837
2. కోడుమూరు	బొగ్గుల దస్తగిరి	టిడిపి	21,583
3. పత్తికొండ	కెఇ.శ్యాంకుమార్	టిడిపి	14,211
4. కర్నూలు	టిజి.భరత్	టిడిపి	18,876
5. పాణ్యం	గౌరు చరితారెడ్డి	టిడిపి	40,591
6. ఆళ్లగడ్డ	భూమా అఖిలప్రియ	టిడిపి	12,037
7. బనగానపల్లె	బీసీ.జనార్ధన్‌రెడ్డి	టిడిపి	26,258
8. డోన్	కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి	టిడిపి	6,049
9. శ్రీశైలం	బుడ్డా రాజశేఖర్‌రెడ్డి	టిడిపి	6,385
10. నందికొట్కూరు	జి.జయసూర్య	టిడిపి	10,315
11. నంద్యాల	ఎన్ఎమ్‌డి.ఫరూక్	టిడిపి	12,333
12. ఆదోని	వాల్మీకి పార్థసారథి	బిజెపి	18,164
13. ఆలూరు	బి.విరుపాక్షి	వైసిపి	2,831
14. మంత్రాలయం	వై.బాలనాగిరెడ్డి	వైసిపి	12,805

గత ఎన్నికల్లో, ఈ ఎన్నికల్లో ఓట్ల వివరాలు

స్థానం	2019 టిడిపి	2024 టిడిపి	2019 వైసిపి	2024 వైసిపి
కర్నూలు ఎంపీ	4,53,665	6,58,914	6,02,554	5,47,616
నంద్యాల ఎంపీ	4,70,769	7,01,131	7,20,888	5,89,156
ఆలూరు	67,205	97,433	1,07,101	1,00,264
ఆదోని	61,790	89,929(బిజెపి)	74,109	71,765
ఎమ్మిగనూరు	70,888	1,03,089	96,498	87,252
మంత్రాలయం	63,017	74,857	86,896	87,662
కోడుమూరు	58,992	1,01,703	95,037	80,120
కర్నూలు	67,466	91,690	72,819	72,814
పత్తికొండ	58,916	98,849	1,00,981	84,638
పాణ్యం	78,619	1,41,272	1,22,476	1,00,681
ఆళ్లగడ్డ	70,292	98,881	1,05,905	86,844
నంద్యాల	74,308	1,03,075	108,868	90,742
బనగానపల్లె	86,614	1,12,012	99,998	85,754
శ్రీశైలం	53,538	81,699	92,236	75,314
డోన్	65,329	93,523	1,00,845	87,474
నందికొట్కూరు	61,955	93,204	1,02,565	82,889


1. బస్తిపాటి నాగరాజు (కర్నూలు ఎంపీ, టిడిపి)


2. బైరెడ్డి శబరి (నంద్యాల ఎంపీ, టిడిపి)


3. పార్థసారథి (ఆదోని ఎమ్మెల్యే, బిజెపి)


4. బి.విరుపాక్షి (ఆలూరు ఎమ్మెల్యే, వైసిపి)


5.వై.బాలనాగిరెడ్డి (మంత్రాలయం ఎమ్మెల్యే, వైసిపి


6 ఎమ్మిగనూరు (టిడిపి) బీవీ.జయనాగేశ్వరరెడ్డి


7 కోడుమూరు (టిడిపి) బొగ్గుల దస్తగిరి


8.కెఇ.శ్యాంకుమార్ (పత్తికొండ ఎమ్మెల్యే, టిడిపి)


9.టిజి.భరత్ (కర్నూలు ఎమ్మెల్యే, టిడిపి)


10.గౌరు చరితారెడ్డి (పాణ్యం ఎమ్మెల్యే, టిడిపి)


11.భూమా అఖిలప్రియ (ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, టిడిపి)


12.బీసీ.జనార్ధన్‌రెడ్డి (బనగానపల్లె ఎమ్మెల్యే, టిడిపి)


13.కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి (డోన్ ఎమ్మెల్యే, టిడిపి)

15.జి.జయసూర్య (నందికొట్కూరు ఎమ్మెల్యే, టిడిపి)

16.ఎన్ఎమ్‌డి.ఫరూక్ (నంద్యాల ఎమ్మెల్యే, టిడిపి)

1. బస్తిపాటి నాగరాజు (కర్నూలు ఎంపీ, టిడిపి)
2. బైరెడ్డి శబరి (నంద్యాల ఎంపీ, టిడిపి)
3. పార్థసారథి (ఆదోని ఎమ్మెల్యే, బిజెపి)
4. బి.విరుపాక్షి (ఆలూరు ఎమ్మెల్యే, వైసిపి)
5.వై.బాలనాగిరెడ్డి (మంత్రాలయం ఎమ్మెల్యే, వైసిపి)
6. బీవీ.జయనాగేశ్వరరెడ్డి (ఎమ్మిగనూరు ఎమ్మెల్యే, టిడిపి)
7. బొగ్గుల దస్తగిరి (కోడుమూరు ఎమ్మెల్యే, టిడిపి)
8.కెఇ.శ్యాంకుమార్ (పత్తికొండ ఎమ్మెల్యే, టిడిపి)
9.టిజి.భరత్ (కర్నూలు ఎమ్మెల్యే, టిడిపి)
10.గౌరు చరితారెడ్డి (పాణ్యం ఎమ్మెల్యే, టిడిపి)
11.భూమా అఖిలప్రియ (ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, టిడిపి)
12.బీసీ.జనార్ధన్‌రెడ్డి (బనగానపల్లె ఎమ్మెల్యే, టిడిపి)
13.కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి (డోన్ ఎమ్మెల్యే, టిడిపి)
14.బుడ్డా రాజశేఖర్‌రెడ్డి (శ్రీశైలం ఎమ్మెల్యే, టిడిపి)

కోడుమూరులో పాగా వేసిన టిడిపి

21.583 మెజారిటీతో బొగ్గుల దస్తగిరి విజయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



కోడుమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసింది. రెండు దశాబ్దాలకు మరోసారి ఈ నియోజకవర్గంలో టిడిపికి ప్రజలు పట్టం కట్టారు. టిడిపి కూటమి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, వైసిపి అభ్యర్థిగా ఆదిమూలపు సతీష్ పై 21,583 ఓట్లతో గెలుపొందారు. కోడుమూరు ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంగా ఏర్పడినప్పటి నుండి ఇక్కడి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు పొందుతున్నారు. అనంతరం వైసిపి తరపున పోటీ చేసిన అభ్యర్థులు మూడుసార్లు గెలుపొందారు. ఇండిపెండెంట్ కూడా ఒకసారి గెలుపొందారు. టిడిపి తరపున మొదటిసారి శికామణి ఇక్కడనుండి గెలుపొందారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థిగా బొగ్గుల దస్తగిరి వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, ఇండియావేదిక అభ్యర్థిగా మురళీకృష్ణ బరిలో నిలిచారు. టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరికి 1,01703 ఓట్లు పోలయ్యాయి. వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌కు 80120 ఓట్లు పోలయ్యాయి. ఇండియా బ్లాక్ అభ్యర్థి మురళీకృష్ణకు 9835 ఓట్లు పోలయ్యాయి. టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి 21,583 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం పట్ల టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈ నియోజకవర్గంలో ఎవరైతే స్థానిక అభ్యర్థిగా ఉంటారో వారిని మాత్రమే గెలిపించడం ఆనవాయితీగా ఉంటుంది. టిడిపి అభ్యర్థిగా బరిలో నిలిచిన బొగ్గుల దస్తగిరి కర్నూలు మండలం పరిధిలో పసుపుల గ్రామానికి చెందినవాడు కావడం తో ఆయన గెలుపుకు బాటలు పడ్డాయి. కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని కోడుమూరు గూడూరు బెళగల్ కర్నూలు రూరల్ మండలాల పరిధిలో టిడిపి వైసిపి అభ్యర్థుల మధ్య హోరాహోరీగా 20 రౌండ్లలో పోటీ నెలకొంది. ఈ నియోజకవర్గ పరిధిలో ఇండియా బ్లాకు అభ్యర్థిగా పోటీ చేసిన మురళీకృష్ణ కూడా ప్రధాన పార్టీ అభ్యర్థులకు గట్టి పోటీనే ఇచ్చారు. టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి గెలుపు కోసం ఆ పార్టీ సీనియర్ నాయకులు డి విష్ణువర్ధన్ రెడ్డి వ్యూహరచన చేసి గెలుపునకు బాటలు వేశారు.

పాణ్యంలో గౌరు చరిత ఘన విజయం

-40,591 ఓట్ల మెజారిటీతో కాటసాని రాంభూపాల్ రెడ్డిపై గెలుపు
-26 రౌండ్ల లెక్కింపులో చివరి రౌండు మినహా అన్ని రౌండ్లలో టిడిపి ఆధిక్యం
-3081 ఓట్లతో 3వ స్థానంలో సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయి
-సంబరాలు చేసుకుంటున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గానికి నిర్వహించిన సాధారణ ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా గౌరు చరిత రెడ్డి, వైసిపి అభ్యర్థిగా సీనియర్ సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఇండియావేదికి తరుపు సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయి మధ్య ప్రధాన పోటీ నడిచింది. మే 13న నిర్వహించిన ఎన్నికలలో మొత్తం ఓట్లు 2,45,1 16 ఓట్లు పోలింగ్ అయ్యాయి. వీటిలో 1,37,743 ఓట్లు టిడిపి అభ్యర్థి గౌరు చరితా రెడ్డికి, 99,234 ఓట్లు వైసిపి అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డికి, 3081 ఓట్లు సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయికి 2609 ఓట్లు నోటాకు వచ్చాయి. ఇవిఎంల ద్వారా 38,509 ఓట్ల మెజారిటీ టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డి సాధించారు. దీనికి తోడు పోస్టల్ బ్యాలెట్‌లలో టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డికి 2082 ఓట్ల మెజారిటీ లభించింది. దీంతో 40,591 ఓట్లు మెజార్టీ సాధించి ఉమ్మడి జిల్లాలో అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా గౌరు చరిత రెడ్డి రికార్డు సృష్టించారు. నియోజకవర్గ ఓట్ల లెక్కింపులో మొత్తం 26 రౌండ్లు నిర్వహించారు. ప్రతి రౌండ్‌లోనూ టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డి సమీప ప్రత్యర్థి కాటకాని రాంభూపాల్ రెడ్డి పై ఆధిక్యం సాధించారు. చివరి 26వ రౌండ్లో మాత్రం కాటసాని రాంభూపాల్ రెడ్డికి 93 ఓట్ల ఆధిక్యం లభించింది. కల్లూరు రూరల్ మండలంలో 18 గ్రామాలు ఉండగా కేవలం మూడు గ్రామాలలో అంటే గోకులపాడులో ఒక ఓటు, కొంగనపాడులో 38 ఓట్లు, పుసులూరులో 100 ఓట్లు మెజారిటీ వైసిపి అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డికి లభించింది. మిగిలిన అన్ని 15 గ్రామాలలో టిడిపి ఆధిక్యం చాటింది. కల్లూరు అర్బన్ 16 వార్డులో టిడిపి మెజార్టీని సాధించింది. 19వ వార్డులో 1370 ఓట్లు, 20వ వార్డులో 569 ఓట్లు, 21 వార్డులో 673 ఓట్లు, 26 వార్డులో 841 ఓట్లు, 27 వార్డులో 950 ఓట్లు, 28వ వార్డులో 1226 ఓట్లు, 29వ వార్డులో 1332 ఓట్లు, 30 వార్డులో 1089 ఓట్లు, 31వ వార్డులో 1068 ఓట్లు, 32 వార్డులో 2112 ఓట్లు, 33 వ వార్డులో 2621 ఓట్లు, 34 వార్డులో 2381 ఓట్లు , 35 వార్డులో 1757 ఓట్లు, 36వ వార్డులో 2080 ఓట్లు ,37 వార్డులో 532 ఓట్లు, 41 వార్డులో 978 ఓట్లు ఆదిత్యం టిడిపికి లభించింది. ఓర్వకల్లు మండలంలో మొత్తం 22 గ్రామాలు ఉన్నాయి. వీటిలో ఐదు గ్రామాలలో వైసిపి అభ్యర్థి కాటసాని రామ్ భూపాల్ రెడ్డికి ఆధిక్యం లభించగా మిగిలిన అన్ని గ్రామాలలో టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డికి ఆధిక్యమ్ లభించింది. మీదివేములలో 326 ఓట్లు, కొంతలపాడులో 114 ఓట్లు చింతలపల్లి లో 33 ఓట్లు కాలువ లో 71 ఓట్లు, 38 ఓట్లు అధిక్యము వైసిపి అభ్యర్థికి లభించాయి. ఓర్వకల్లు మండలంలో టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డికి 3641 ఓట్లు మెజారిటీ లభించింది. టిడిపి అభ్యర్థి గౌరు చరిత్ర రెడ్డికి భారీ మెజార్టీ రావడానికి స్థానిక ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పై అనేక కబ్జా ఆరోపణలు వెల్లువెత్తడం, బిసిలను అణగదొక్కే కుట్రలు చేయడం, కింది స్థాయి నాయకులు సెటిల్‌మెంట్లలో తలదూర్చి తన వెంట వచ్చిన వారిది అన్యాయం ఆయినా బలవంతంగా పరిష్కరించడం, దీనికి తోడు ప్రభుత్వ వ్యతిరేకత ప్రధానంగా చెప్పవచ్చు.

గౌరుచరిత గురించి : ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం కొణిదేల గ్రామం బాలనాగమ్మ, మల్లారెడ్డి దంపతులకు గౌరుచరిత 1971 ఆగస్టు 4న జన్మించారు. 10వతరగతి వరకు జిల్లాపరిషత్ కొణిదేలలో చదివాను. ఇంటర్, డిగ్రీ నందికొట్కూరులో పూర్తి చేశాను. 1998 డిసెంబర్ 8న గౌరు వెంకట్ రెడ్డిని వివాహం చేసుకున్నాను. వారికి ఇద్దరు సంతానం. రాజకీయాలు అంటే ఆమెకు పెద్దగా పట్టేవి కావు. వివాహం అయ్యాక కూడా రాజకీయాల గురించి వెంకట్‌రెడ్డి చూసుకునేవారు. 1999 నుంచి టిడిపి ఎమ్మెల్యేగా ఉన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డికి గౌరుకుటుంబానికి రాజకీయ వైరం ఉండేది. గౌరువెంకట్ రెడ్డి పై అప్పుడు టిడిపి వాళ్ల తప్పుడు కేసులు బనాయించారు. దాంతో జైలుకు వెళ్లారు. 2002 జనవరి 28న ఆయన జైలుకు వెళ్లారు. రాజశేఖర్‌రెడ్డి మరణించాక 2009 లో జగన్ నాయకత్వంలోని వైసిపిలో చేరారు. డీలిమిటేషన్‌లో నందికొట్కూరు ఎస్‌సికి రిజర్వు అయ్యింది. కొత్తగా ఏర్పడిన పాణ్యంకు ఒక్కో నియోజకవర్గం నుంచి ఒక్కోవండలం వచ్చి చేరింది. 2014 ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. టిడిపి అధికారంలోకి వచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నారు. 2019 ఎన్నికలప్పుడు టిడిపిలో చేరారు. ఆ ఎన్నికల్లో పాణ్యం నుంచి టిడిపి టికెక్ ఇచ్చారు. ఓడిపోయారు. ఈసారి గెలిచారు.



కర్నూలులో ఎగిరిన టిడిపి జెండా

18,876 ఓట్లతో టిజి. భరత్ విజయం-కలిసొచ్చిన కుటుంబ సేవా కార్యక్రమాలు
చాకచక్యంగా రాజకీయ సమీకరణాలు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి టిజి. భరత్ భారీ విజయంతో కర్నూలు గడ్డపై టిడిపి జెండా రెపరెపలాడించారు. గత కొద్ది రోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలు మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపుతో ప్రజల ఉత్కంఠకు తెరపడింది. ఈ ఎన్నికల్లో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి.భరత్‌కు ప్రజలు పట్టం కట్టారు. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు ఉండగా సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి అయిన ఎఎండి ఇంతియాజ్ పై ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. కర్నూలు నియోజకవర్గంలో మొత్తం ఇవిఎంల ద్వారా 1,74,961 ఓట్లు ఓట్లు పోలవ్వగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా 3633 ఓట్ల కలిపి మొత్తం 1,78,594 ఓట్లు పోలయ్యాయి. ఇందులో టిడిపి అభ్యర్థి టిజి. భరత్‌కు ఇవిఎం ద్వారా 89,281, పోస్టల్ బ్యాలెట్ ల ద్వారా 2409 చొప్పున మొత్తం 91,690 (51.34 శాతం)ఓట్లను రాబట్టుకుని 18,876 ఓట్ల మెజారిటీతో విజయ డంకాను మోగించారు. తన సమీప ప్రత్యర్థి అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ ఇవిఎంల ద్వారా 71, 777 పోస్టల్ బ్యాలెట్ ల ద్వారా 1037 కలిపి మొత్తం 72,814 (40.77 శాతం) ఓట్లను తన ఖాతాలో వేసుకున్నారు. ఇండియా కూటమి అభ్యర్థి షేక్ జిలాని బాష ఇవిఎంల ద్వారా 8907 పోస్టల్ బ్యాలెట్ ద్వారా 115 చొప్పున మొత్తం 9022 (0.05 శాతం) ఓట్లను ఖాతాలో వేసుకున్నారు. నోటాకు ఇవిఎంల ద్వారా 695 పోస్టల్ బ్యాలెట్ ద్వారా 23 ఓట్లు చొప్పున మొత్తం 718 (0.4 శాతం) ఓట్లు పోలయ్యాయి. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీలో నిలుచున్నారు. మొత్తం 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు.



సేవా కార్యక్రమాలే గెలిపించాయా

టిజి.భరత్ గెలుపునకు పార్టీ కేడర్ తో పాటు, ప్రధానంగా ఆయన కుటుంబ సేవా కార్యక్రమాలే ఆయన విజయానికి సోపానాలుగా మారాయని పలువురు అనుకుంటున్నారు. ఆయన తండ్రి తండ్రి మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్ చేపట్టిన పలు సేవా కార్యక్రమాలు నియోజకవర్గంలోని ఓటర్లలో చెరగని ముద్ర వేసుకున్నాయి. గత ఎన్నికల్లో టిజి.భరత్ పోటీ చేసి అతి తక్కువ ఓట్ల వ్యత్యాసంతో వైసిపి అభ్యర్థి పై పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో అది ఆయనకు సానుభూతిగా మారి కలిసి వచ్చేలా చేసింది. ఎన్నికలు సమీపించక ముందే నేరుగా ప్రజల వద్దకు వెళ్లారు. దీనికి తోడు పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ప్రజల్లో అవగాహనను కల్పించారు.

వైసిపి గ్రూపు రాజకీయాలూ కారణమే

టిజి.భరత్ కు వైసిపిలో గ్రూపు రాజకీయాలు మరితగా కలిసి వచ్చాయి. వైసిపిలో సిట్టింగ్ ఎమ్మెల్యేను పక్కనపెట్టి నూతనంగా అభ్యర్థిని పరిచయం చేశారు. ఆ పార్టీలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మధ్య నెలకొన్న గ్రూపు రాజకీయాలు ప్రత్యర్థికి కలిసి వచ్చేలా చేశాయి. దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక గాలులు వీయడం కూడా మరో కారణంగా ఉంది.

ప్రజలు ఓట్ల ద్వారా బుద్ధి చెప్పారు

సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రభుత్వం పట్ల ప్రజల్లో కనబడని వ్యతిరేకత దాగి ఉండి ఓట్ల ద్వారా బుద్ధి చెప్పారు. జగన్ నియంతలా వ్యవహరించి ప్రజా సమస్యలను పక్కన పెట్టడం వల్ల ఇలాంటి తీర్పునిచ్చారు. వచ్చే ప్రభుత్వం నిరుద్యోగులను, రైతులను దృష్టిలో ఉంచుకొని వారి ఆకాంక్షలను నెరవేర్చాలని చెప్పారు. మూడవ ప్రత్యామ్నాయంగా ఉన్న చోట ప్రజలు ఓట్లు వేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా పాలన కొనసాగించాలన్నారు. డబ్బులు పంచక పోయినా నిజాయితీగా సిపిఎం పార్టీకి 3,081 ఓట్లు వేసి నందుకు ఓటర్లకు అభినందనలు తెలిపారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య

కొత్తగా ఏర్పడే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అన్నారు. ప్రజల తీర్పును గౌరవించాలి. సాగునీటి ప్రాజెక్టులు, ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేయాలి. ప్రజలు టిడిపి, వైసిపి ఇచ్చిన వాగ్దానాలను బేరీజు వేసుకొని టిడిపిని ఎంచుకున్నారు. ప్రజల మన్ననలు పొందే విధంగా పాలించాలని కోరారు.

నాలుగోసారి బాలనాగిరెడ్డి విజయం

ప్రజాశక్తి - మంత్రాలయం



వైసిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి నాలుగో సారి విజయదుంధుభి మోగించారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఎన్.రాఘువేంద్ర రెడ్డిపై 12,882 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.భీమారెడ్డి లలితమ్మ కుమారుడు వై.బాలనాగిరెడ్డి జులై 23, 1964న జన్మించారు. ఆయన పదో తరగతి వరకు చదువుకున్నారు. రాజకీయాల్లోకి అడుగు పెట్టి సర్పంచిగా, సింగిల్ విండో అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. 2009లో జరిగిన రాష్ట్ర విభజనలో భాగంగా తొలి నియోజకవర్గంగా ఏర్పడిన మంత్రాలయం నుంచి టిడిపి అభ్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థి దళవాయి రామయ్యపై 7 వేలకు పైగా మెజార్టీ సాధించారు. తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాలకుర్తి తిక్కారెడ్డిపై 12 వేలకు పైగా ఓట్లు సాధించారు. 2019 ఎన్నికల్లో మళ్లీ టిడిపి అభ్యర్థి పి.తిక్కారెడ్డిపై 23 వేలకు పైగా ఓట్లు సాధించి విజయం సాధించారు. ప్రస్తుతం నాలుగో సారి వాల్మీకి నాయకులైన రాఘువేంద్ర రెడ్డిపై 12,882 ఓట్ల మెజార్టీతో గెలుపొంది తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి గాలి వీచినా మంత్రాలయం నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురవేశారు. రాంపురం రెడ్డి సోదరులకు వ్యక్తిగతంగా ఉన్న సంబంధాలు, పేరు ప్రతిష్టలే బాలనాగిరెడ్డి గెలుపునకు దోహదం చేశాయని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

టిడిపి అభ్యర్థిపై వైసిపి విజయం

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి టిడిపి సమీప అభ్యర్థి ఎన్.రాఘువేంద్ర రెడ్డిపై 12,882 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మే 13న జరిగిన పోలింగ్‌లో 1,75,667 ఓట్లు పోలయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం 2,08,350 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలు 1,06,172, పురుషులు 1,02,155, ఇతరులు 23 మంది ఉన్నారు. మహిళలు 87,848, పురుషులు 87,808, ఇతరులు 11 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గం మొత్తం 84.31 శాతం పోలింగ్ నమోదయింది. మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో వైసిపి అభ్యర్థి వై.బాలనాగిరెడ్డికి 87,411 ఓట్లు రాగా టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి 74,529, కాంగ్రెస్ అభ్యర్థి పిఎస్.మురళీ కృష్ణంరాజు దొరకు 4,645, బీఎస్పీ అభ్యర్థి గుడిపి సామేల్‌కు 3,586, ఇండిపెండెంట్ అభ్యర్థి ఎం.రాఘవేంద్ర రెడ్డికి 623 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి 12,882 ఓట్ల ఆధిక్యంతో సమీప అభ్యర్థి రాఘవేంద్రరెడ్డిపై విజయం సాధించారు. రాంపురం రెడ్డి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తనకు తిరుగులేని విజయం అందించిన ఓటర్లకు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి, వైసిపి యువనేతలు వై.ప్రదీప్ రెడ్డి, ధరణీధర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

జగన్ దురహంకార పాలనకు
ఈ ఎన్నికలు నిదర్శనం
- జనసేన తాలూకా నాయకులు బీసీ.నాగరాజు, కె.దామోదర్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

జగన్మోహన్‌రెడ్డి దురహంకార పూరిత పాలనకు ఈ ఎన్నికలు నిదర్శమని జనసేన తాలూకా నాయకులు బీసీ.నాగరాజు, కె.దామోదర్ తెలిపారు. మంగళవారం సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా నాగరాజు మాట్లాడారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి బలపరిచిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ.జయనాగేశ్వర రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు అభినందనలు తెలిపారు. అలాగే ప్రస్తుతం వైసిపి ఓడిపోవడానికి కేవలం జగన్ దురహంకార పూరిత పరిపాలన, అసమర్థత, అతి తెలివి మంత్రుల బృందం అత్యుత్సహమే కారణమని విమర్శించారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఎన్నోసార్లు ఈ వైసిపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందని చెప్పారు. దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పలేదని పేర్కొన్నారు. ఇక రాబోయే రోజుల్లో ఈ రాష్ట్ర సంక్షేమాభివృద్ధి కోసం ఎన్‌డిఎ కూటమి పని చేస్తుందని తెలిపారు. జనసేన సీనియర్ నాయకులు హాలహర్వి నాగేంద్ర, నరసింహులు, విశ్వనాథ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఆలూరు నుంచి విరుపాక్షి విజయం

- రాష్ట్రవ్యాప్తంగా టిడిపి గాలి వీచినా గెలుపు - ఆలూరులో వైసిపి హ్యాట్రిక్

ప్రజాశక్తి - ఆలూరు

సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి విజయం సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి గాలి వీచినా ఆలూరు నుంచి విరుపాక్షి గెలిచారు. ఈ ఎన్నికల్లో టిడిపి, వైసిపిల మధ్య హోరాహోరీగా పోటీ నెలకొంది. చివరకు వైసిపి అభ్యర్థి విరుపాక్షి టిడిపి సమీప అభ్యర్థి వీరభద్రగౌడ్‌పై విజయం సాధించారు.

రాష్ట్రవ్యాప్తంగా టిడిపి గాలి వీచినా ఆలూరులో మాత్రం వైసిపి అభ్యర్థి విరుపాక్షి తన సత్తాను చాటి విజయ దుందుబీ మోగించారు. విరుపాక్షి చిప్పగిరి జడ్‌పిటిసిగా పని చేశారు. మంత్రి గుమ్మనూరు జయరామ్ సోదరులతో విభేదాలు రావడంతో తనదైన శైలిలో నియోజకవర్గ ప్రజలకు దగ్గరవుతూ వచ్చారు. ఆపదలో ఉన్న వారికి, సామాజిక సేవలు, ఆలయ నిర్మాణాలకు తనవంతు ఆర్థిక సహాయాలు చేసేవారు. అధికార, ప్రతిపక్షం అని తేడా చూపించకుండా సోదరభావంతో కలిసిపోయేవారు. మూడు నెలలు ముందుగానే ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు కావడంతో ప్రచారంలో దూసుకెళ్లి ప్రజలకు దగ్గరయ్యారు. నియోజకవర్గంలో టిడిపికి కార్యకర్తల బలం ఎక్కువగా ఉన్నా టిడిపి అధిష్టానం ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించింది. టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ కిందిస్థాయి నాయకులను, కార్యకర్తలను కలుపుకుని పోవడం లేదని ప్రచారం జోరందుకుంది. ఇవన్నీ కలిసి రావడంతో వైసిపి అభ్యర్థి బి.విరుపాక్షి గెలుపు సులువు అయిందని పలువురు పేర్కొంటున్నారు.

ఆలూరులో వైసిపి హ్యాట్రిక్

ఆలూరులో 2014 ఎన్నికల్లో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వైసిపి అభ్యర్థిగా గుమ్మనూరు జయరామ్, టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్‌పై 1900 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోయినా అధికార టిడిపి ఎమ్మెల్యే నిధులు ఇవ్వలేదని ప్రచారం చేస్తూ సానుభూతి పొందిన గుమ్మనూరు 2019 ఎన్నికల్లో వైసిపి నుంచి పోటీ చేసి కోట్ల సుజాతమ్మపై 39 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొంది మంత్రి పదవి చేపట్టారు. ఈ ఐదేళ్ల పాలనలో పలు విమర్శలు ఎదుర్కొన్న గుమ్మనూరుకు వైసిపి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన బుసినే విరుపాక్షిని వైసిపి అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి విజయానికి దోహద పడింది. ఆలూరులో వరుసగా వైసిపి అభ్యర్థులు గెలవడం కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఆలూరు వైసిపి అభ్యర్థి విరుపాక్షికి 2,851 ఓట్ల మెజార్టీ ఉన్నా.. టిడిపి నాయకులు రీ కౌంటింగ్ కోసం పెండింగ్‌లో పెట్టారు. మంతనాలు చేస్తున్నట్లు తెలిసింది.



జగన్‌తో ఉన్న విరుపాక్షి (ఫైల్)

ఆలూరు చరిత్ర

పునర్విభజనకు ముందున్న ఆలూరు, హోళగుంద, హాలహర్వి, చిప్పగిరి మండలాలు ఆలూరు నియోజకవర్గంలోనే కొనసాగుతున్నాయి. ఆస్పరి మండలానికి చెందిన 12 గ్రామాలు గతంలో ఈ నియోజకవర్గంలో ఉండేవి. 8 గ్రామాలు పత్తికొండ నియోజకవర్గంలో ఉండేవి. పునర్విభజనలో ఆస్పరి మండలం మొత్తాన్ని ఆలూరు నియోజకవర్గంలో చేర్చారు. గతంలో దేవనకొండ మండలానికి చెందిన 6 గ్రామాలు పత్తికొండ నియోజకవర్గంలో, 9 గ్రామాలు డోన్ నియోజకవర్గంలో ఉండేవి. పునర్వి భజనలో దేవనకొండ మండలం మొత్తాన్ని ఆలూరు నియోజకవర్గంలో కలిపారు.



నియోజకవర్గాల పునర్విభజన తరువాత ఆలూరు నియోజకవర్గం జనరల్‌గా మారింది. ఆలూరులో ఈ ఎన్నికల్లో ద్విముఖ పోటీ నెలకొననుంది. టిడిపి తరపున బి.వీరభద్ర గౌడ్, వైసిపి తరపున బుసినే విరూపాక్షి బరిలో ఉన్నారు. కాంగ్రెస్ తరపున నవీన్ కిశోర్ కూడా బరిలో ఉన్నారు. ప్రధానంగా టిడిపి, వైసిపిల మధ్య పోటీ ఉండనుంది. తుది ఓటర్ల జాబితా లెక్కల ప్రకారం ఆలూరు నియోజకవర్గంలో మొత్తం 2,53,927 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 1,27,600 మంది పురుష ఓటర్లు, 1,26,273 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 54 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కోట్ల సుజాతమ్మపై వైసిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం 39,896 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. దాంతో ఆయనకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కింది. కార్మిక శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. 2014 ఎన్నికల్లోనూ టిడిపి అభ్యర్థి బి.వీరభద్రగౌడ్‌పై గుమ్మనూరు జయరాం 1,919 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున గుమ్మనూరు జయరాం పోటీ చేసి ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి నీరజారెడ్డి 37,277 ఓట్లతో గెలుపొందారు. ఆమె అంతకుముందు పత్తికొండలో పోటీ చేసి ఓడిపోయారు. ఈమె మాజీ ఎమ్మెల్యే శేషిరెడ్డి భార్య. శేషిరెడ్డిని ప్రత్యర్థులు హతమార్చారు. మహాకూటమిలో భాగంగా సిపిఐ తరపున పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఆలూరు నియోజకవర్గానికి 15 సార్లు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్, కాంగ్రెస్.ఐ కలిసి తొమ్మిది సార్లు, టిడిపి మూడు సార్లు, వైసిపి రెండు సార్లు, ఒక సారి స్వతంత్రులు గెలిచారు. ఆలూరు నుంచి మసాల ఈరన్న మూడు సార్లు గెలిచారు. ఆయన జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఆలూరులో ఒక సారి గెలిచిన రాజారత్నరావు కోడుమూరులో మరో సారి గెలుపొందారు. 1962లో ఇక్కడ నుంచి లక్ష్మీకాంతరెడ్డి ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఆలూరు నుంచి రెండు సార్లు గెలిచిన మూలింటి మారెప్ప వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో సభ్యునిగా పని చేశారు. అయితే ఒక జడ్‌పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడి పోయినందుకు ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తరువాత ఆలూరు సీటు జనరల్‌గా మారడంతో మారెప్పకు టికెట్ దక్కలేదు. ఇక్కడ ఒక సారి గెలిచిన హెచ్.రామలింగారెడ్డి ఆదోనిలో మరో సారి గెలుపొందారు.

పత్తికొండ ఎమ్మెల్యేగా కెఇ.శ్యాంబాబు విజయం

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు వైసిపి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పై 15 వేల మెజార్టీతో విజయం సాధించారు. పత్తికొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నీలపు రామలక్ష్మి సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే కెఇ.శ్యాంకుమార్‌కు డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. పత్తికొండ నియోజకవర్గంలో పత్తికొండ, మద్దికేర, తుగ్గలి, క్రిష్ణగిరి, వెల్దుర్తి, మండలంలోని 2,23,603 ఓటర్లకు గాను 1,90,014 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో పత్తికొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా కెఇ. శ్యాంకుమార్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి పై భారీ మెజార్టీతో గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవిపై టిడిపి అభ్యర్థి కెఇ. శ్యాంకుమార్ పోటీ చేసి ఓడిపోయారు. పత్తికొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం సంక్షేమం , అభివృద్ధి మరిచి పాలన కొనసాగించింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేవు. రైతులు కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడ్డారు. దీంతో టిడిపి అభ్యర్థి కెఇ.శ్యాంబాబును గెలిపించారు. కెఇ. శాంబాబు రెండోసారి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 2019 లో ఓడిపోయారు. 2024లో టిడిపి టిడిపి అభ్యర్థిగా కెఇ. శ్యాంబాబు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి పై 15 వేల మెజార్టీతో గెలుపొందారు.

రాజకీయ ప్రస్థానం: పత్తికొండ నియోజకవర్గం క్రిష్ణగిరి మండలం కంబాలపాడు గ్రామానికి చెందిన మాజీ డిప్యూటీ సిఎం కెఇ.కృష్ణమూర్తి , సతీమణి కెఇ. పద్మావతి దంపతుల శ్యాంకుమార్ జన్మించారు. తెలుగుదేశం పార్టీ 2014 మాజీ డిప్యూటీ సిఎం కెఇ.కృష్ణమూర్తి పత్తికొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించారు. 2019లో పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థిగా తన కుమారుడు కెఇ. శ్యాంబాబును పోటీలో నిలబెట్టారు. వైసిపి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చేతిలో ఓటమిని పాలయ్యారు. 2024 రెండవసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఘన విజయం సాధించారు.

కెఇ.శ్యాంబాబు బయోడేటా

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కెఇ. శాంబాబు
తండ్రి– కెఇ.కృష్ణమూర్తి
తల్లి– కెఇ.పద్మావతి
పుట్టిన తేదీ: 26-12-1974
విద్యారత: ఎంబిఎ
చిరునామా:
కంబలపాడు గ్రామం,
క్రిష్ణగిరి మండలం



శ్యాంబాబుకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారులు



అవగాహన కల్పిస్తున్న బాబురాజు

క్షయ పట్ల అప్రమత్తత అవసరం
- ఎంపిహెచ్‌ఒ బాబురాజు

ప్రజాశక్తి - ఆదోని

క్షయ (టిబి) వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని ఎంపిహెచ్ఒ బాబురాజు తెలిపారు. మంగళవారం ఆదోనిలోని సచివాలయ సిబ్బందికి, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు వారాల పాటు దగ్గు ఉంటే టిబిగా అనుమానించాలని తెలిపారు. టిబి ఉన్న వ్యక్తికి ఉదయం, సాయంత్రం జ్వరం వస్తూ ఉంటుందన్నారు. బరువు తగ్గడం, శ్వాస తీసుకోవడంలో కష్టంగా ఉండడం, రక్తపు ఛారలతో కూడిన గళ్ల పడడం తదితర లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఈ లక్షణాలున్న వారు ఉదయం తీసిన గళ్లను తీసుకొస్తే నిర్ధారణ కోసం పరీక్షకు పంపుతామన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకూ బిసిజి వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు. వ్యక్తికి, వ్యక్తికి రెండు మీటర్ల దూరం పాటించడం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు మోచేతిని అడ్డం పెట్టకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల ఈ వ్యాధి నుంచి విముక్తి పొందవచ్చుని చెప్పారు. అడ్మిన్ ఆర్.ఈశ్వర్ సింగ్, డబ్ల్యుహెచ్ఎస్ గాయత్రి, ఆశా ఎటి.లక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - దేవనకొండ



మండలంలోని నేల తలమర్రి గ్రామంలో ఉపాధి పనులకు వెళ్లి పని చేస్తుండగా ఆకస్మికంగా గుండె పోటు రావడంతో ఓ ఉపాధి కూలీ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు... నేలతలమర్రి గ్రామానికి చెందిన ఒంటేలు రంగన్న (68) రోజువారీ ఉపాధి పనుల్లో భాగంగా చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు వెళ్లి పని చేస్తుండగా ఛాతిలో నొప్పి వచ్చి కుప్పకూలిపోయారు. అక్కడ పని చేస్తున్న తోటి ఉపాధి కూలీలు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు సంబరాలు

ప్రజాశక్తి-తుగ్గలి

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో కర్నూలు పార్లమెంటు టిడిపి అభ్యర్థి నాగరాజు, పత్తికొండ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కెఇ. శ్యాంబాబు ఘన విజయం సాధించడం తో మండలంలోని అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. ముఖ్యంగా కెఇ.శ్యాంబాబు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడంతో టిడిపి కార్యకర్తలలో ఆనందానికి అవదులు లేకుండా సంబరాలలో మునిగిపోయారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మండలంలో భారీ మెజార్టీ రావడానికి కృషి చేసిన నాయకులకు ,కార్యకర్తలకు, అందరికీ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఎకరాకు డ్రిప్ ఇరిగేషన్
- పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాం బాబు

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీరు సాగునీరు ఇచ్చి ప్రతి ఎకరాకు డ్రిప్ ఇరిగేషన్ ప్రక్రియను కొనసాగిస్తామని పత్తికొండ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కెఇ. శ్యాంబాబు పేర్కొన్నారు. మంగళవారం సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో విజయం సాధించిన అనంతరం ఆయన విలేకరులతో కెఇ శ్యాం బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలు తనపై ఎంతో నమ్మకంగా ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. మాజీ డిప్యూటీ సిఎం కెఇ.కృష్ణమూర్తి హయాంలో పత్తికొండ నియోజకవర్గంలో చేపట్టిన సాగునీరు, తాగునీరు ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. పత్తికొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. పట్టణ గ్రామీణ అభివృద్ధి కోసం ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని అన్నారు.

ఎమ్మిగనూరు ప్రజల మద్దతు టిడిపికే
- ఎమ్మిగనూరులో బీవీ.జయనాగేశ్వర రెడ్డి విజయం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు నియోజకవర్గ ఓటర్ల మద్దతు టిడిపికే లభించింది. ఎమ్మెల్యేగా డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి గెలుపొందారు. మంగళవారం కర్నూలు నగరంలోని రాయలసీమ యూనివర్సిటీలో ఎమ్మిగనూరు అసెంబ్లీ ఓట్ల లెక్కింపు జరిగింది. టిడిపి ఎమ్మిగనూరు అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి అఖండ విజయం సాధించారు. ఎమ్మిగనూరు నుంచి టిడిపి తరపున బీవీ.జయనాగేశ్వర రెడ్డి రెండో సారి విజయం సాధించారు. వైసిపి అభ్యర్థి బుట్టా రేణుకపై బీవీ గెలుపొందారు. వైసిపి అభ్యర్థి బుట్టా రేణుకకు చేనేతల మద్దతు ఉంటుందని అందరూ భావించారు. కానీ చేనేతల మద్దతు బీవీ.జయనాగేస్వర రెడ్డికి లభించింది. ఎమ్మిగనూరు పట్టణంలో బీవీకి మెజారిటీ వచ్చింది. మొదటి రౌండ్‌లో నందవరం మండలం ఓట్లను లెక్కించారు. ఇక్కడ టిడిపికి మెజారిటి వచ్చింది. అనంతరం ఎమ్మిగనూరు పట్టణానికి సంబంధించిన బూత్‌ల ఓట్ల లెక్కింపు చేపట్టారు. పట్టణంలో కూడా టిడిపి అభ్యర్థి బీవీకి మెజారిటీ దక్కింది. ఆ తరువాత ఎమ్మిగనూరు మండలంలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. మండలంలో వైసిపికి మెజారిటీ వచ్చింది. చివరిగా గోనెగండ్ల మండలంలో ఓట్ల లెక్కింపు జరిగింది. గోనెగండ్ల మండలంలో టిడిపి అభ్యర్థి బీవీ.జయనాగేశ్వర రెడ్డికి మెజారిటీ దక్కింది. మొత్తం 14,816 ఓట్ల మెజారిటీతో బీవీ.జయనాగేశ్వర రెడ్డి విజయం సాధించారు. ఎమ్మిగనూరులో టిడిపి విజయం సాధించడం పట్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. అలాగే తన గెలుపునకు కృషి చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు, ఓటు వేసి గెలిపించిన ప్రజలకు బీవీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరి, నిరుద్యోగుల్లో వ్యతిరేకత, వైసిపి అభ్యర్థి బుట్టా రేణుకకు చేనేతల మద్దతు లభించకపోవడం, మొదటి నుంచి టిడిపికి, బీవీ తండ్రి కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డికి పట్టణంలో పట్టు ఉండడం, నియోజకవర్గంలో బలమైన కేడర్ కలిగి ఉండడం, కొత్త ఓటర్ టిడిపికి అనుకూలంగా ఉండడం బీవీ విజయానికి పూర్తిగా సహకరించాయి.





బీవీ.జయనాగేశ్వరరెడ్డికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారులు

ఆదోనిలో టిడిపి విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి అధినేత చంద్రబాబు సారథ్యంలో టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులు ఎమ్మెల్యే ఎంపీలుగా ఘన విజయం సాధించడంతో టిడిపి నేతలు సంబరాల్లో మునిగిపోయారు. మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో అధికారానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్‌కు మించి టిడిపి ఘన విజయం సాధించడంతో టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు ఉమాపతి నాయుడుకు టిడిపి నాయకులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడారు. ఆదోనిలో టిడిపి పూర్వ వైభవానికి కృషి చేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజా మన్ననలను పొందుతారని తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు సమన్వయంతో ఆదోని అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకుంటున్న ఉమాపతి నాయుడు

గ్రామాల్లో టిడిపి సంబరాలు

ప్రజాశక్తి- దేవనకొండ

రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఘన విజయం సాధించడంతో పాటు టిడిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి నాగరాజు విజయం సాధించడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. టిడిపి ఆలూరు అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఓటమి చవిచూసినప్పటికీ రాష్ట్రంలో టిడిపి విజయం సాధించడంతో టిడిపి కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. దేవనకొండలో కార్యకర్తలు బాణసంచా కాల్చారు.

టిడిపి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా బీవీ.జయనాగేశ్వర రెడ్డి విజయం సాధించడంతో మంగళవారం గోనెగండ్లలో టిడిపి శ్రేణులు ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. ఊహించని విధంగా రాష్ట్రవ్యాప్తంగా టిడిపి అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంది. ఆనందంలో ఉన్న టిడిపి శ్రేణులకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి బీవీ.జయనాగేశ్వర రెడ్డి గెలుపు సమాచారం అందిన వెంటనే టిడిపి కార్యాలయం వద్ద బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమికి 165 స్థానాలు రావడంతో పాటు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బీవీ.జయనాగేశ్వరరెడ్డిని 15 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బేతాళ బడేసాహెబ్, శ్రీధర్ నాయుడు, భారతం రహమతుల్లా, రమేష్ నాయుడు, నూర్ అహ్మద్, కొత్తింటి ఫక్రుద్దీన్, ఉట్ల రంగస్వామి, నాగేశ్వరరావు, మల్లయ్య నాయుడు పాల్గొన్నారు.



గోనెగండ్లలో విజయ సంకేతం చూపుతున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న మాధవ రావు దేశాయ్


బీవీ గెలుపుతో టిడిపి సంబరాలు

ప్రజాశక్తి - నందవరం

ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా బీవీ.జయ నాగేశ్వర రెడ్డి 15 వేల మెజార్టీతో గెలుపొందడంతో నందవరంలో సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాధవ దేశాయ్ ఇంటి వద్ద భారీ ఎత్తున బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి ప్రదాత కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి తనయుడు బీవీ.జయనాగేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులు చూసి నేడు రెండోసారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ మంచి జరుగుతుందని చెప్పారు.

ఆదోని ఎమ్మెల్యేగా పార్థసారథి

ప్రజాశక్తి - ఆదోని



ఆదోని ఎమ్మెల్యేగా కూటమి తరపున బిజెపి అభ్యర్థి పార్థసారథి గెలుపొందారు. రాష్ట్రవ్యాప్తంగా మే 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. మంగళవారం కర్నూలు రాయలసీమ యూనివర్సిటీలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఆదోని నియోజకవర్గం ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి వాల్మీకి ఎమ్మెల్యేగా గెలుపొందారు. సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి వై.సాయిప్రసాద్ రెడ్డిపై 19,800 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. సాధారణ ఓట్లతో పాటు బ్యాలెట్ ఓట్లతో ఈ మెజార్టీ ఓట్లు వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి శివ నారాయణ శర్మ వెల్లడించారు. ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థిగా డిక్లరేషన్ డాక్టర్ పార్థసారథికి అందజేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఉన్నారు.



పార్థసారథికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారులు